
https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 7
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
బుధవారం / జనవరి 25 / 2023
https://vijayamdaily.com




ఎన్నికల ఫివర్ షూరు అయ్యింది.. గ్రామాల్లో నేతల హడావుడి మొదలైంది..ప్రజాప్రతినిధులు పల్లెబాట పడుతుంటే.. నేతలు ప్రజల్లోకి వెళ్తూ ప్రజల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు ..జనంతో కలిసిపోయే ప్రయత్నంలో నిమగ్నమైయ్యారు.. రచ్చబండలను నిర్వహిస్తున్నారు..హామిల వర్షం కురిపిస్తున్నారు.. ఎన్నో మాటలు చెబుతున్నారు.. మీ కోసమే మా జీవితం అంటూ జనంను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.. ఎక్కడ చూసిన.. ఏ ఊరిలో చూసిన కోతుల పెళ్లికి కుక్కలు హడాహుడి చేసినట్లు రాబోయే ఎన్నికల కోసం నేతల హడాహుడి చేస్తున్నారు. గ్రామాల్లో పర్యటిస్తున్నారు. పల్లెపల్లెకు పోయి ప్రజలను కలిసి మేమున్నాం అంటు భరోసానిస్తున్నారు.. మూడేళ్లు ప్రజలకు కనిపించని నాయకులు కూడా ప్రజల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు. గ్రామాల్లో షూరు అయిన సందడిపై 'విజయం' విలేకరి అందించే ప్రత్యేక కథనం.



# పల్లెకు ప్రతినిధులు...








# ప్రజల్లోకి నేతలు...

- ఎన్నికల కోసం పల్లె బాట పడుతున్న రాజకీయ నాయకులు
- ఓట్లకు గ్యాలం వేసేందుకు ప్రదక్షణలు
- హామిల వర్షం.. ఉత్తర మాటలు.. జనంను నమ్మించే ప్రయత్నం
- పల్లెల్లో షూరు అయిన ఎన్నికల ఫివర్

**(తల్లాడ-విజయం న్యూస్):** మరో పది నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి.. 2018 డిసెంబర్ నెలలో ఎన్నికలు జరగ్గా, ఐదేళ్ల కోకసారి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఏడాది డిసెంబర్ లో ఎన్నికలు జరగాల్సి ఉంది. అన్ని సక్రమంగా జరిగితే, ఐదేళ్ల పాటు సీఎం కేసీఆర్ పరిపాలిస్తే మరో పదినెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. ముందస్తుకు వెళ్తే మరో ఆరు నెలల్లో ఎన్నికలు జరిగే అవకాశం లేకపోలేదు. అంటే సాధాహరణ ఎన్నికలకు ఎంతో సమయం లేదు. 180 రోజులు మాత్రమే. రాజకీయ నాయకులకు ఈ సమయం అసలే సరిపోదు. కనీసం 400 రోజులు కావాల్సి ఉంటుంది. నియోజకవర్గంలో ఊరూరా తిరిగి ప్రజలను కలిసి ప్రచారం చేయాలంటే కనీసం ఐదు నెలల సమయం కావాల్సి ఉంటుంది. అలాగే ఖర్చులు, టూర్లు, బహిరంగ సభలు ఇలా చూసుకుంటే ఇక అసలు సమయం లేదు. అంతేకాదు ఎన్నికల్లో ప్రధానంగా పల్లెలు అవసరం. పట్టణ ప్రజల ఓటింగ్ అసలు అర్థం కాదు కానీ, పల్లె ప్రజలు అభిప్రాయాలు, వారి ఓట్లు చాలా అవసరం. ఎన్నికల్లో ఎక్కువ శాతం ఓటింగ్ నమోదైయ్యేది కూడా పల్లెలు, గ్రామాలు, తండాల్లోనే. అందుకే

- మిగతా 2లో






## జర్నలిస్టులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలుచేస్తాం

- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నా భుజస్కంధాలపై ఉంది
- టీయూడబ్ల్యూజే (టిజేఎఫ్) అభినందన కార్యక్రమంలో స్పందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 24(విజయంన్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ భారీ బహిరంగసభలో, మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లక్షలాదిమంది ప్రజల సమక్షంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు నెల రోజుల్లో కేటాయిస్తామన్న భరోసాను నాతో పాటు

- మిగతా 2లో

## పార్కులకు గుమ్మం 'ఖమ్మం'

- నాడు మురికి కూపాలు.. నేడు ఆహ్లాదాన్ని పంచే పార్కులు..
- 11 కిలోమీటర్ల మేర విస్తరించిన గోళ్ళపాడు ఛానల్ పై 10 పార్కులు..
- సకల సౌకర్యాలు.. సకల క్రీడలు, సకల వసతులతో ప్రజలకు ఆహ్లాదం..
- రాజకీయాలకు అతీతంగా పార్కులకు తెలంగాణ వైతాళికులు పేర్లు..
- మంత్రి నిర్ణయాన్ని హర్షిస్తు కృతజ్ఞతలు చెప్తున్న ప్రజలు..

**ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్:** ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో మరిన్ని పార్కులు కొలువయ్యాయి. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

- మిగతా 2లో





## కలెక్టరేట్ లో పచ్చదనం వెల్లివిరిసేలా చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, విజయంన్యూస్ జనవరి 24:** సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో పచ్చదనం వెల్లివిరిసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ భవన సముదాయం ఆవరణలో ఏర్పాటుచేసిన బృహత్ పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవన సముదాయం ఆవరణలో 3 ఎకరాల స్థలంలో బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. 3 వేల

- మిగతా 3లో

## జర్నలిస్టులకు ముఖ్యమంత్రి ఇచ్చిన
# హామీని అమలుచేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థికశాఖమంత్రి తన్నీరు హరీష్ రావుకు అప్పగించిన విషయాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తానని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తన భుజస్కంధాలపైనే ఉందన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగసభలో సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు కేటాయించాలని ఇచ్చిన హామీని ఖమ్మం జర్నలిస్టుల పక్షాన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన కృషికి ఫలితంగా సోమవారం టీయూడబ్ల్యూజె(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధానకార్యదర్శి చిర్రా రవిల ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాత్రి జర్నలిస్టులు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృత్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను ఉద్దేశించి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇచ్చిన అస్యూరెన్స్‌ను తూచా తప్పకుండా పాటించేందుకు ఆర్థిక శాఖామంత్రి హరీష్ రావు సహకారంతో ఇండ్ల స్థలాల కేటాయింపు పూర్తిచేస్తామన్నారు. గతంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) బహిరంగసభలో, ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణ సమక్షంలోనే ఇండ్ల స్థలాల సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపులో ప్రభుత్వ స్థలం చాలకపోతే ప్రైవేట్ స్థలం కొనుగోలు చేసైనా ఇండ్ల స్థలాల ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఇంతహామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ కు మనం అందరం కృతజ్ఞతలు తెలపాలని మంత్రి సూచించారు. ఇప్పటికే జర్నలిస్టులకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని చూడాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్ లకు సూచించినట్లు మంత్రి తెలిపారు. ఇండ్ల స్థలాల కేటాయింపులో న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలతో ప్రణాలికను తయారు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

అదేవిధంగా ప్రెస్ క్లబ్ స్థల కేటాయింపుతో పాటుగా నిర్మాణానికి నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన తర్వాత మిగతా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలకు మార్గదర్శకాలు చేసి నియోజకవర్గాల వారిగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషిచేస్తానని తెలిపారు. అనంతరం టీయూడబ్ల్యూజె(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురు చూస్తున్న ఇండ్ల స్థలాల కోరిక.. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో నెరవేరుతున్నందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు వి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, కార్యదర్శి అమరవరపు కోటేశ్వ రావు, టెంజూ నగర అధ్యక్షకార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్ నాయకులు రాజేంద్రప్రసాద్, టి ఎస్ చక్రవర్తి, ఎస్కె జానీపాషా, యం.కోటేశ్వరరావు, బిక్కి గోపి, బోయిన కృష్ణ, పిన్ని సత్యనారాయణ, మోహన్, ఆర్ కె, జక్కుల వెంకటరమణ, బండి కుమార్, జి కుమార్, వెంపటి నాయుడు, యాదగిరి, వెంకటేశ్వర్లు, పానకాలరావు తదితరులు పాల్గొన్నారు.





# పార్కులకు గుమ్మం 'ఖమ్మం'

(మొదటి పేజీ తరువాయి)

విజన్‌తో గోళ్ళ పాడు ఛానల్ ఆధునీకరణతో మురికి కూపంలా ఉన్న ఖమ్మం మూడవ పట్టణంకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. దీనితో ఇక్కడ ఉండేందుకు కూడా ఇష్టపడని ప్రజలు నేడు ఇక్కడ చిన్న స్థలం కొనేందుకు పోటీ పడుతున్నారు. ఒకప్పుడు ఇక్కడ నివాసం ఉండాలంటే ముక్కు మూసుకుని జీవించే దుస్థితి నుండి నేడు మాది త్రీ టౌన్ అని సగర్వంగా చెప్పుకునే స్థాయికి 3టౌన్ ను అభివృద్ధి చేశారు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. గోళ్ళపాడు ఛానల్ ను ఆదునికరించి చేతులు దులుపుకోకుండా వాటిని ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో దానిపై అనేక సదుపాయాలతో ప్రజలకు నిత్యం ఆనందాన్ని, ఆహ్లాదాన్ని పొందాలని ఆకాంక్షించారు. దాదాపు 11కిలోమీటర్ల నడివి ఉన్న ఛానల్ కింద పెద్ద పెద్ద పైప్ లైన్ లు అమర్చి నగరంలోని వర్షపు నీరు, మురుగు నీరు అండర్ గ్రౌండ్ ద్వారా ప్రవహించి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మున్నేరు లో కలిసే విధంగా ప్రణాళికలు చేసి పూర్తి చేశారు. దీనితో పాటు ఆయా వర్షపు నీరుతో మున్నేరు ఒడ్డున సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను నెలకొల్పి అక్కడ నీరు శుద్ధి చేసి నగర ప్రజలు అందించే అద్భుత కార్యక్రమాన్ని చేపట్టారు. ఆధునీకరించిన గోళ్ళపాడు ఛానల్ అన్యాక్రాంతం కాకుండా, కబ్జాలకు గురికాకుండా అక్కడ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆయా పార్కులను ఏర్పాటు చేశారు. రూ.100 కోట్లతో ఖమ్మం త్రీ టౌన్ లోని గోళ్ళపాడు ఛానల్ ను ఆధునీకరించి దానిపై దాదాపు 11 కిలోమీటర్ల మేర అండర్ డ్రైనేజ్, అండర్ సివేజ్ ట్రీట్ మెంట్ వాటర్ కోసం పైప్ లైన్ ఎర్పాటు చేయడం జరిగింది. ఆయా ఛానల్ పై దాదాపు 10 పార్కులు నిర్మించడం జరిగిందని, దాదాపు 4పార్క్ లు పూర్తి కాగా ఇంకా ఆరు పార్క్ లు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆయా పార్కులలో బాస్కెట్ బాల్, షటిల్, మెగా చేస్ బోర్డు, స్కేటింగ్ రింక్స్, గ్రీనేరీ, చిల్డ్రన్స్ పార్క్స్, ఆట వస్తువులు, పంచతత్వ పార్క్, ఫౌంటైన్స్, వాకింగ్ ట్రాక్స్, త్రాగు నీరు, పబ్లిక్ టాయిలెట్స్, పార్క్ ముఖ ద్వారంలో ఆర్చ్ లు, బల్లాలు, పట్టణ ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, ఓపెన్ జిమ్ లు, తదితర వసతులను కల్పించారు. ఆయా పార్కులకు తెలంగాణ వైతాళికులు



ప్రొఫెసర్ జయశంకర్ సార్, కాళోజీ నారాయణ రావు, కొండా లక్ష్మణ్ బాపూజీ, మంచికంటి రామకృష్ణ రావు, పద్మశ్రీ వనజీవి రామయ్యా, రజబ్ అలీ తదితరుల పేర్లను పెట్టి రాజకీయాలకు అతీతంగా పేర్లను నామకరణం చేశారు. ఈ చర్యలతో త్రీ టౌన్ ప్రజలు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారికి సదా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కొనసాగుతున్న ఆయా పార్కు పనులను జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి పరిశీలించారు. వారి వెంట మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డీఈ ధరణి, తహసిల్దార్ శైలజ, కార్పొరేటర్లు నాయకులు ఉన్నారు.

# పల్లెకు ప్రతినిధులు.. ప్రజల్లోకి నేతలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయా పార్టీల నాయకులు ఎన్నికల నగారా మోగించినట్లే కనిపిస్తున్నారు. ముందస్తు ఎన్నికలు ఎప్పుడైన ముంచుకరావచ్చో అనే ఆలోచనలతో ఉన్న ఆయా పార్టీల నాయకులు ఇప్పటికే ప్రచారం షురు చేశారు. ఎమ్మెల్యేలు, ఆశావాహులు గ్రామాల్లోకి వెళ్తున్నారు. పల్లెబాట పడుతున్నారు. ప్రజలను కలుస్తున్నారు. ఓట్ల కోసం ప్రదక్షణలు చేస్తున్నారు. ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష నాయకులు హామిల వర్షం కురిపిస్తున్నారు. మీ కోసమే మేమంటూ








నమ్మబలుకుతున్నారు. వాడలు, వీధుల్లో పర్యటిస్తున్నారు. ప్రజలను నమ్మిస్తూ ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆసక్తికర రాజకీయం**

అన్ని ఎన్నికల కంటే ఈ ఏడాది జరగబోయే ఎన్నికలు కచ్చితంగా రసవత్తరంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా రాష్ట్రంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా స్పెషల్ గా కనిపించే అవకాశం ఉంది.. ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గొండ జిల్లాను కాపాడుకుంటే చాలు, అక్కడ గెలిస్తే చాలు అనే ఆలోచనలో ఉన్న ప్రధాన పార్టీలు ఇప్పటికే ఖమ్మంపై నజర్ ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ, సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్ పార్టీలు బహిరంగ సభలను నిర్వహించి తమ సత్తా చాటుకునేందుకు ప్రయత్నం చేశాయి. అతి కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నుంచి పాదయాత్ర ప్రారంభించే అవకాశం ఉంది. అలాగే బీజేపీ పార్టీ భారీ బహిరంగసభను నిర్వహించాలని చూస్తోంది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఈ సారి జరగబోయే ఎన్నిక ప్రతిష్టాత్మకం కానుంది. అందులో భాగంగానే ఆశావాహులు సంసిద్ధంగా ఉన్నారు.

**పల్లెపల్లెన ఆత్మీయ సమ్మెళనాలు**

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన అగ్రనాయకత్వం ఎన్నికల హడాహుడి షూరు చేశారు. బీఆర్ఎస్ పార్టీని వీడి బయటకు వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతి నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమాలను నిర్వహిస్తుండగా, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వాడవాడకు పువ్వాడ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఆయన నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఇక పాలేరు, పినపాక, ఇల్లెందు, ఆశ్వరరావుపేట, సత్తుపల్లి, మధిర, వైరా, భద్రాచలం తదితర ఎమ్మెల్యేలు ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అధికార పార్టీలో వర్గీయులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష పార్టీ నాయకులు తమ బలబలాలు నిరూపించుకుంటున్నారు. అధికార పక్ష ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటిస్తూ ప్రభుత్వ అభివద్ది పను లకు శంకుస్థాపనలు చేస్తున్నారు. ఆ సమయంలో హామిల వర్షం కురిపిస్తు న్నారు. దళితబంధు, బీసీ బంధు, ఖాళీస్థలంలో ఇంటి నిర్మాణానికి 5లక్షలు లాంటి పథకాల హామిలిస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. ఇక ప్రతిపక్ష పార్టీల నాయకులు రాబోయే ఎన్నికల మానిఫెస్టోను ప్రజల్లో తీసుకెళ్తున్నారు. ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

**పరామర్శలు.. ఆశీర్వదాలు.. అర్థిక చేయూతలు**

ఆరు నెలల్లో సాధాహరణ ఎన్నికలు రావోచ్చని భావించిన నేతలు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్తూ పరామర్శలు చేస్తున్నారు. ఆశీర్వాదాలు అందిస్తున్నారు. అవసరమైనంత వరకు అర్థిక చేయూతనందిస్తున్నారు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మరణించిన వారి కుటుంబానికి రూ.10వేలు ఇస్తుండగా, వైఎస్ షర్మిళ రూ.25వేలను ప్రకటించి కుటుంబాలకు అందజేస్తు న్నారు. ఇతర ఎమ్మెల్యేలు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో పాటు నాయ కులు, ఆశావాహులు చనిపోయిన కుటుంబాలకు, ప్రమాదాలు జరిగిన కుటుంబాలకు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబాలకు అర్థిక చేయూతనందిస్తున్నారు. అకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**గ్రామాల్లో వ్యతిరేకత ఉందా..?**

గ్రామాల్లో ప్రజలు కొంత అసంత్రుప్తిగా ఉన్నట్లు కనిపిస్తున్నారు. ఎందుకుంటే పంచాయతీలకు నిధుల కోరత, సర్పంచులకు నిధులు లేకపోవడం, సర్పంచుల స్థానాల్లో నాయకుల అధిపత్యం, ప్రజలు ప్రజాప్రతినిధులను ప్రశ్నించే అవకాశం లేకపోవడం, ప్రశ్నించిన వారిపై కక్ష్యపూరితంగా వ్యవహరించడం, అలాంటి వాటిపై ప్రతిపక్షాలు స్పందించకపోవడం లాంటి అనేక సంఘటనలు ఆయా పార్టీల పట్ల వ్యతిరేకత ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో పంచాయతీ పరిధిలో చేసిన అభివృద్ధిని ఎంతవరకు పంచాయతీ పరిధిలోని ప్రజలకు అందించారు. సర్పంచులు చేసిన అభివృద్ధి పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారా? ప్రజలను నాయకులు ఆకట్టుకోగలి గారా..? మళ్లీ ఈసారి ప్రజలు తమను ఎన్నుకుంటారా..? అనే నమ్మకాన్ని కల్పించుకున్నారా..? కోల్పోయారో.? అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. అసలు ప్రజల మనసులో నాయకులు మీద ఎలాంటి అభిప్రాయం ఉంది. ఇలాంటి పరిస్థితులు ఈసారి నాయకులు ఏమని గ్రామ ప్రజలను ఓట్లు అడుగుతారు. కొత్త వ్యూహాలతో గ్రామ ప్రజల యొక్క ఓట్లు గెలుచుకుంటారా.. గ్రామాలను అభివృద్ధి చేస్తామని హామీలు కుమ్మరిస్తారా..? గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు ఎలాంటి పాత్ర పోషిస్తున్నారు అనే విషయంపై ప్రజలు నిశ్చితంగా పరిశీలిస్తున్నారు. జిల్లాలో ఉన్న రాజకీయాల రోజురోజుకి మలుపులు తిరుగు తున్న తరుణంలో నాయకులు గ్రామాల చుట్టూ తిరుగుతూ గ్రామ ప్రజలుకు దగ్గర కావడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే ప్రజాప్రతినిధులు ప్రజల అభిప్రాయాలకు విలువ ఇస్తారా..? నాయకులు పార్టీ మారుతున్న తరుణంలో గ్రామ ప్రజల అభిమానాన్ని పొందగలుగుతారా..? వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటారా..? ప్రజల అభిమానాన్ని పొందే నాయకుడు ఎవరు..? ప్రజల తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే..

# కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**-మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్**



**కారేపలి, జనవరి 24 (విజయం న్యూస్):** కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, బిఆర్ఎస్ పార్టీ కారేపల్లి మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ అన్నారు. మంగళవారం కారేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్దబోయిన ఉమాశంకర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న రెండవ దఫా కంటి వెలుగును కార్యక్రమాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ కంటి పరీక్ష జరిగేలా అధికారులు, బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. గ్రామాల్లో కంటి చూపు సమస్యతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు అనే ఈ గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు.

మొదటి కంటి వెలుగు కార్యక్రమం చాలా విజయవంతం అయిందన్నారు. ఈ సారి దానిని మించి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం అవ్వుతుం దన్నారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అవసరం అయినా వాళ్ళకి కళ్ళజోడు ఉచితంగా, అలాగే అవసరం అయినా వారికి ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారని ఆయన తెలిపారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు...

**-మాజీ మంత్రి తుమ్మల**

**సత్తుపల్లి, జనవరి 24 (విజయం న్యూస్):** భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఆధునిక సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, ఆదర్శవంతమైన ఉపాధ్యాయుల ద్వారానే ఆదర్శ సమాజం ఏర్పడుతుందని తెలిపారు. టి యు టి ఎస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ రియాజుద్దీన్, తాటిపర్తి ప్రసాద్, రమణాచార్యులు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు మట్టా



మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు.

మంగళవారం పీఆర్టీయూ మాసపత్రిక సబ్ ఎడిటర్ చిత్తలూరు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ సంఘ రాష్ట్ర 2023 డైరీని తుమ్మల చేతుల మీదుగా ఆయన నివాసం గండుగలపల్లిలో ఆవిష్కరించారు. ఈ ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధికి, ఉద్యోగ, ఉపాధ్యాయ సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అనంతరం పి ఆర్ టి యు నాయకులు తాటి సుబ్బన్న గూడెంలో అశ్వారావుపేట శాసనసభ్యులు మచ్చ నాగేశ్వర రావు ని కలిసి పి ఆర్ టి యు డైరీ, క్యాలెండర్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ అజయ్, బండి శ్రీనివాస్ రెడ్డి, మస్తాన్వలి, కంకటి వెంకటేశ్వరావు, దారా ఏసురత్నం, దమ్మపేట మండల పిఆర్టియు టి.ఎస్ శాఖ అధ్యక్షులు పి ఎస్ ఎస్ వి ప్రసాద్, సత్తుపల్లి మండల శాఖ ప్రధాన కార్యదర్శి సంబోజు మధుసూదన చారి, వేణుగోపాల్ రెడ్డి, హరి కిరణ్, సతీష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో పచ్చదనం వెల్లివిరిసేలా

# చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

మొక్కలు ఇట్టి వనంలో నాటుతున్నట్లు ఆయన అన్నారు. నాటిన ప్రతి మొక్క సంరక్షించబడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ భవన సముదాయం లోని ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్, కలెక్టరేట్ రికార్డు రూం లను సందర్శించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. సము దాయంలో అధికారుల, సిబ్బంది వాహనాల పార్కింగ్‌పై సూచనలు చేశారు. పార్కింగ్, నో పార్కింగ్ సైన్ బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్డీఓ విద్యాచందన, అధికారులు తదితరులు ఉన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

# పట్టుదలతో చదవాలి...ఉన్నతంగా ఎదగాలి


- **జిల్లా సంక్షేమ అధికారి సంధ్యారాణి**
- **కూసుమంచి ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం**
- **ఆత్మరక్షణ విద్య కార్యక్రమం ప్రారంభం**



**(కూసుమంచి-విజయంన్యూస్):** బాలబాలికలు పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదగాలని జిల్లా సంక్షేమ అధికారి సంధ్యారాణి అన్నారు. కూసుమంచి ఉన్నత పాఠ శాలలలో మంగళవారం జరిగిన జాతీయ బాలిక దినోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధానో పాధ్యాయులు రేల విక్రమ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో సంక్షేమ అధికారి మాట్లాడుతూ... విద్యార్థులు ముఖ్యంగా చదువుపైనే దృష్టి సారించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను ప్రవేశపెడుతుందన్నారు. గతంలో ఐదు, ఆరు కిలో మీటర్లు వెళ్లి చదువుకునే పరిస్థితులు ఉండేవని.. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని.. ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసిందన్నారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు ఆశలను వమ్ము చేయకుండా చదవాలన్నారు. ప్రతీ విషయాన్ని తల్లిదండ్రులతో పంచుకోవాలని.. ఏది మంచి ఏది చేడు అనేది చర్చించాలన్నారు. బాలికల చదవుకు బాల్య వివాహాలు అడ్డంకిగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల తమ భారాన్నితగ్గించుకోవడం కోసం పదో తరగతి చదివిన వెంటనే ఆడపిల్లకు పెళ్లి చేస్తున్నారని.. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు నచ్చ చెప్పాలన్నారు. వెంటాడుతున్న ఆంక్షల అడ్డుగోడలను బద్దలు కొడుతూ అస్తిత్వం కోసం స్త్రీ చేస్తున్న పోరాటం గొప్పదన్నారు. పురుషులతో పోటీగా చదువుతూ, ఉద్యోగాలు చేస్తూ విజయాల్ని దక్కించుకుంటూ ఆధునిక కాలంలో ఆడది 'అబల' కాదు 'సబల' అని నిరూపించు కుంటున్నారన్నారు. పురుషులతో సమాన స్థాయికి చేరుకోడానికి విశ్వప్రయత్నం చేస్తూ విజయం సాధిస్తుందన్నారు. మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని, మానసిక స్థైర్యాన్ని, మారుతున్న సమాజానికి అనుగుణంగా పరిస్థితులను చక్కదిద్దుకోదగిన సామర్థ్యాన్ని కేవలం విద్య మాత్రమే అందిస్తుందన్నారు. బాల్యం నుంచే మహిళల పట్ల చూపుతున్న వివక్షని తొలగించాలంటే విద్యా, ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించటం ద్వారానే అది సాధ్యమవుతుం దన్నారు. జీసీడీవో ఉదయశ్రీ మాట్లాడుతూ ప్రతి విషయాన్ని తల్లిదండ్రు లకు చెప్పాలన్నారు. బాలికలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించారు. ఆడపిల్లల హక్కులు, స్త్రీ విద్య, ఆరోగ్యం, పోషకాహారం గురించి వివరించారు. బేటీ బచావో బేటీ పడావో, ఆడపిల్లలను రక్షించాలన్నారు. ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అన్ని అసమానతలను తొలగించాలన్నారు. హక్కులు, గౌరవం, విలువను పొందేలా చేయాలన్నారు.

ఆడపిల్ల ప్రాముఖ్యత, పాత్ర గురించి అవగాహన పెంచారు. ఆడపిల్లల ఆరోగ్యం, పోషణ గురించి అవగాహన కల్పించారు. 'ఆత్మరక్షణ విద్య' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆడపిల్లలు ఆపద సమయంలో ఎలా ఎదిరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠ శాలలో నెల రోజుల పాటు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల చైర్ పర్సన్ ఎస్కే మైముదా,సీడీపీవో బాల త్రిపుర సుందరి, ఉదయ శ్రీ, డీసీపీవో విష్ణువందన, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఎం అనిత,పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ స్వామి జయంతి వేడుకలు



**(ఖమ్మం-విజయంన్యూస్):** ఖమ్మం నగరం లో రంగనాయకుల స్వామి ఆలయంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించటం జరిగింది. ఖమ్మం నియోజక వర్గ కమిటీ, ఉద్యోగ, రిటైర్డ్ ఉద్యోగ, యువజన, మహిళ విభాగాల సహకారం తో ఘనంగా పూజలు జరిపారు. పద్మశాలి కుల భాంధవులు అందరూ శివలింగానికి పాలబిషేకం చేసి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కమర్తపు మురళి, ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, గౌరవ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు, వర్కింగ్ ప్రెడెంట్ జల్లా లక్ష్మీనారాయణ, ఖమ్మం నియోజక వర్గ కమిటీ అధ్యక్షుడు పెండేం జనార్ధన్, బండారు శ్రీను, చందా వీరభద్రమ్, రచ్చ శ్రీను, పులిపాటి సంపత్, పిల్లలమర్రి కొండల్ రావు, దేవర్సెట్టి సత్యనారాయణ, కే . గోపాలరావు, పి. శ్రీను, పి. అశోక్ , గురులింగం, ఇంజామూరి సంధ్యా రాణి, పి.విజయలక్ష్మి, జి. కవి , పి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పొంగిలేటిపై అసత్య ఆరోపణ చేస్తే ఉపేక్షించేది లేదు

- **ఓటమి తేటతెలమైంది అందుకే ఆరోపణలు**
- **ప్రజాభిమానం పోటెత్తింది**
- **విలేకరుల సమావేశంలో కోరం వర్గీయులు**



**(ఇల్లెందు-విజయం న్యూస్):** మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యలపై ఆవాకులు చవాకులు చేస్తే సహిం చేది లేదని కోరం వర్గీలు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం కోరం క్యాంప్ కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళ నాలతో ఎవరి బలం ఏంటనేది స్పష్టమైందన్నారు. అసత్య, అబూత కల్పన వ్యాఖ్యలు చేస్తే గుణపాఠం తప్పదు అని హెచ్చరించారు. సుమారు పదివేల మంది ప్రజానికం కోరం, శీనన్న నినాదాలతో సభ ప్రాంగణానికి తరలివచ్చారని పేర్కొన్నారు. ఒక సాదాసీదా నాయకుడికి ఇంత పెద్ద ఎత్తున అభిమానులు కార్యకర్తలు తరలి రావడం చరిత్రలో లేదన్నారు. ఇల్లందు పట్టణంలో గల జెడ్పీ, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య పై ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, టీజీబీకేఎస్ నాయకుడు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కోరం కనకయ్య ఎమ్మెల్యే గా గెలుపొంది నియోజక అభివృద్ధి కోసమే తెరాసా తీర్థం పుచ్చుకున్నారన్నారు. 2014 ఎన్నికల సమయానికి నియోజక వర్గంలో అట్టడుగున ఉన్న తెరాసా ఓటు బ్యాంకును 2018 ఎన్నికల నాటికి 69 వేల పైచిలుకు బలమైన ఓటు బ్యాంకుగా మలిచిన ఘనత కోరం కనకయ్యకే దక్కిందన్నారు. అంత ముందు కేవలం 23,000 ఓట్లే ఉన్నాయన్నారు. జెడ్పీ నిధులతో జిల్లాలోని వివిధ మారుమూల ప్రాంతాలతో పాటుగా ఇల్లెందు నియోజక వర్గానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుండటంతో ఓపక్క నియోజకవర్గ ప్రజలు కనకయ్యకి బ్రహ్మరథం పడుతుండటం, మరోపక్క ఉమ్మడి జిల్లాతో పాటుగా ఇల్లెందు నియోజకవర్గానికి చెందిన అనేక బీద, బాధిత కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాలతో పాటుగా,కుల మతాలకతీతంగా చర్చీ, దేవాలయాలు, ఈద్గా లాంటి ప్రార్థనా మందిరాల నిర్మాణాలకు సహాయ సహకారాలు,ఆడబిడ్డల కళ్యాణానికి నూతన వస్త్రాలు అందిస్తున్నారని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న అనేక బీద,బిక్కి కుటుంబాలకు తమ వైద్యశాల నందు ఉచిత చికిత్స నిర్వహిస్తుండటంతో, నియోజకవర్గం నలుమూలల నుంచి పొంగులేటి, కోరం లకు ఘన స్వాగతాలు పలుకుతుండటంతో ఇక చేసేదేమీ లేక రాబోవు రోజుల్లో వీరి రాజకీయ ఉనికిని కాపాడుకోవటం కోసమే అర్థరహిత ఆరోపణలను చేస్తున్నారన్నారు ఆరోపించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు మండల రాము, పాయం కృష్ణ ప్రసాద్, పూనెం సురేందర్,మాజీ రైతు సమితి అధ్యక్షులు సువర్ణపాక సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాటి బిక్షం,మాజీ ఆత్మ కమిటీ ఛైర్మెన్ మూతి కృష్ణ, ఇందిరా నగర్ ఉప సర్పంచ్ ఎల్లయ్య, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, గుగ్లోత్ నాగార్జున, ఎల్లయ్య,బండి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మీ/షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

- **92 చెక్కులకు గాను రూ.92 లక్షల విలువైన చెక్కులు పంపిణీ.**
- **నేటి వరకు 5964 చెక్కులకుగాను రూ.71.12 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ.**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** ఖమ్మం నియోజకవర్గ పరిధిలో మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను లబ్దిదారులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వీడీవోస్ క్యాంపు కార్యాలయంలో స్వయంగా పంపిణీ చేశారు. ఖమ్మం కార్పోరేషన్ -83, రఘునాథపాలెం మండలంలో-9 మొత్తం 92 చెక్కు లకు గాను రూ.92 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.ఖమ్మం నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి ,షాది ముభారక్ పథకం ద్వారా నేటి వరకు 5964 చెక్కులకు గాను రూ.71.12 కోట్ల విలువైన చెక్కులను అందజేయడం గర్వంగా ఉందన్నారు. అనంతరం చెక్కులు అందుకున్న లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషనం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జేసీ క్రిష్ణ తదితరులు హాజరైయ్యారు.

## నేలకొండపల్లిలో ఫోటో, వీడియో గ్రాఫర్ల కొవ్వోత్తుల ర్యాలీ

**(నేలకొండపల్లి/కూసుమంచి-విజయంన్యూస్):** నాలుగు రోజుల క్రితం ఇల్లందు దగ్గరా కోటి లింగాల గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్ మిత్రులకు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రము లో ఫోటో & వీడియొ గ్రఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యములో నేడు క్రోవ్వత్తులతో శ్రద్ధాంజలి ఘటించరు, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని



కోరుకుంటూ చనిపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఫోటో & వీడియొ గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, మండల కార్యదర్శి కొమ్మూరి నరేష్, కోశాధికారి వల్లలా ఉపేందర్, జిల్లా ఉఫ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ, సభ్యులు కొత్త కొండ వెంకట్, రామగిరి రవి, మౌలానా, నాగరాజు, ఉదయ్, జనార్ధన్ రావు, జార్రిపోతుల అంజనీ పలువురు నాయకులు యూత్ సభ్యులు సంఘీభావం తెలిపారు.

# "రాజీ మార్గమే రాజ మార్గము"

- **న్యాయమూర్తి పీ.అరుణ కుమారి**

**సత్తుపల్లి, జనవరి 24 (విజయం న్యూస్):** పంతాలు, పట్టింపులకు పోకుండా లోక్ అదాలత్ లో రాజీపడి మీ విలువైన, అమూల్యమైన సమయాన్ని ఆదా చేసుకోవాలని, అప్పుడే రాజీ మార్గమే రాజ మార్గము" అవుతుందని సత్తుపల్లి న్యాయమూర్తి పీ.అరుణ కుమారి అన్నారు. మంగళవారం ఆమె కోర్టు ఆవరణలో పోలీసు సిబ్బంది, న్యాయవాదులతో సమావేశం అయ్యారు. వచ్చే నెల 11వ తేదిన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కోర్టులో తీర్పు వస్తే ఒక్కరు మాత్రమే గెలుస్తారని అదేలోక్ అదాలత్‌లో రాజీ పడితే మాత్రం ఇరు పక్షాలు గెలిచినట్లేనని అన్నారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన అన్ని క్రిమినల్,



సివిల్, మనోవర్తి కేసులు రాజీచేయబడునని చెప్పారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రావణ స్వాతి, ద్వితీయశ్రేణి మేజిస్ట్రేట్ గోపాల రావు, సత్తుపల్లి న్యాయవాదుల సంఘము అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, జనరల్ సెక్రెటరీ, వెంకట్రావు, ఏసీపీ. వెంకటేష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సత్తుపల్లి, వేంసూర్, కల్లూరు, వీఎం బంజర సబ్ఇన్స్పెక్టర్లు, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, కోర్టు సిబ్బంది పాల్గోన్నారు.



## పంచకట్టు వేడుకకు హాజరైన జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, రామకొండ రెడ్డి దంపతులు

**బూర్గంపహాడ్, జనవరి 24(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పంచాయితీ గాంధీనగర్ లో సీపీఐ మండల కార్యదర్శి మొవ్వ వెంకటేశ్వర రావు, సంధ్య దంపతుల పుత్రుల పంచకట్టు వేడుకకు హాజరై చిరంజీవులను ఆశీర్వధించిన బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి దంపతులు, వారితో పాటు పిఏసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ వల్లూరి వంశీ కృష్ణ,సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, మండల నాయకుల చుక్కపల్లి బాలాజీ, పేరాల శ్రీను, మామిళ్ళపల్లి నరేష్, పొడిచేటి వీరభద్రా చారి తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వృద్ధురాలి మెడలో చైను దొంగలించిన దుండగులు

**అశ్వాపురం, జనవరి 24, (విజయం న్యూస్):** మండలంలోని మొండికుంట గ్రామం లోని బొడ్రాయి బజార్లో సోమవారం రాత్రి తునికేసి లక్ష్మమ్మ (60)



వృద్ధురాలు మెడలో నుంచి గుర్తుతెలియని ఇద్దరు దుండగులు చైన్ స్నాచింగ్ చేసి పరార య్యారు. లక్ష్మమ్మ తమ బంంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వృద్ధురాలు నడుచుకుంటూ తన ఇంటికి వెళుతుండగా బైక్ పై వచ్చిన గుర్తుతెలియని దుండ గులు వెనుక నుంచి వెళ్లి మూడు తులాల నర బంగారపు చైన్ లాక్కెళ్ళారు. ఆ విషయం తెలుసుకొని వెంటనే సంఘటనానికి ఎస్సై లు జితేందర్, నాగుల్ మీరా, చేరుకొని కేసు దర్యాప్తు చేయడం జరిగింది.

### రోడ్డు నిధుల మళ్లింపుపై

## ఆగ్రహించిన రైతులు

- తమకు అన్యాయం చేస్తున్నారని సర్పంచ్‌ను నిలదీసిన రైతులు

**బూర్గంపహాడ్, జనవరి 24(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామాల్లో పెద్ద డొంక రోడ్డు కొరకు సమావేశమైన రైతులు పెద్ద డొంక కు మంజూరైన నిధులను పెద్ద డొంక కి ఖర్చు చేయాలని గ్రామంలో రైతులు డిమాండ్ చేశారు. ఈ డొంక నుంచి దాదాపు 400 మంది రైతులు నడిచేయిదారిని పొయ్యాలి అని ప్రజాప్రతినిధుల్ని డిమాండ్ చేశారు ఈ రోడ్డు పొడవునా దాదాపు 2800 వందల



ఎకరాలు సాగు భూమి ఉంది ఈ రోడ్డున చిన్నా సన్నకారు రైతులు సాగు చేసుకుంటున్నారు వర్షాకాలంలో ఈ ప్రాంత రైతులు మొత్తం ఈ రోడ్డు మీద నడవలేని పరిస్థితి ఏర్పడింది వర్షాకాలంలో మోకాళ్ళ లోతు బురద పోవాలంటే పరిస్థితి చాలా దారుణంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున మా రోడ్డు కు మంజూరైన నిధులను మా రోడ్డుకె ఖర్చు చేయగలరని రైతులు కోరుతున్నారు

# వాతావరణ సమతుల్యాన్ని, ప్రకృతిని పరిరక్షించాలి

- ఆ బాధ్యత మనందరిపై ఉంది:ఎంపీ రవిచంద్ర
- మరిన్ని మొక్కల్ని నాటడం ద్వారా భవిష్యత్తు తరాలకు మేలు
- ఎంపీ సంతోష్ కుమార్ ఉద్యమ స్ఫూర్తితో 17కోట్ల మొక్కల్ని నాటించడం అభినందనీయం



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** తన పుట్టినరోజు సందర్భంగా కేబీఆర్ పార్కులో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో మొక్కల్ని నాటిన రవిచంద్ర పర్యావరణ సమతుల్యాన్ని, ప్రకృతిని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. మానవాళిని పట్టి పీడిస్తున్న భూతాపాన్ని, వాతావరణ కాలుష్యాన్ని పారదోలేందుకు పెద్ద ఎత్తున మొక్కల్ని నాటడం, నాటించడం, వాటిని పరిరక్షించడం అత్యవసరం చెప్పారు. రవిచంద్ర తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఉదయం బంజారాహిల్స్ కేబీఆర్ పార్కులో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో మొక్కల్ని నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు ఎంపీ సంతోష్ కుమార్ మొక్కల్ని నాటే,నాటించే,వాటి పరిరక్షించడాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకుపోతున్నారని వివరించారు. ఈవిధంగా ఇప్పటివరకు 17కోట్ల మొక్కల్ని నాటించిన,వాటిని పరిరక్షిస్తున్న సంతోష్ కుమార్ అభినందనీయులని రవిచంద్ర కొనియాడారు. మొక్కల్ని నాటే కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజుతో పాటు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,కాపునాడు జాతీయ అధ్యక్షులు తాడివాక రమేష్ నాయుడు,మున్నూరుకాపు ప్రముఖులు కొండా దేవయ్య, సర్ధార్ పుట్టం పురుషోత్తంరావు,ఆవుల రామారావు, ఉరుమడ్ల నర్సింహా,ఊసా రఘు,గుండ్లపల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేబీఆర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ ప్రముఖులు,అటవీ శాఖ సిబ్బంది ఎంపీ రవిచంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.







# ఖమ్మంలో ఘనంగా జరిగిన ఎంపీ రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, పువ్వాడ
- రవిచంద్రకు అపూర్వ స్వాగతం పలికిన యువత
- మొక్కలు నాటి తన ప్రకృతిపై ప్రేమను చూపించిన ఎంపీ

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర పుట్టినరోజు వేడుకలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి. హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం ఖమ్మం చేరుకున్న ఆయనకు వందల మంది యువకులు బాణసంచా కాలుస్తూ, బ్యాండ్ మేళాల చప్పుళ్లు, కేరింతలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాల నలుమూలల నుంచి రవిచంద్ర బంధుమిత్రులు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు వేల సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్, ఎంపీ రవిచంద్రలు కేక్స్ కట్ చేశారు. ఎంపీ వద్దిరాజుకు జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్,సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్,బీఆర్ఎస్ ఖమ్మం నగర శాఖ అధ్యక్షుడు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు శాఖమూరి రమేష్,గుండ్లపల్లి శేషగిరిరావు,జల్లెల శ్రీనివాస్ యాదవ్, మున్నూరుకాపు ప్రముఖులు పారా నాగేశ్వరరావు, ఆకుల గాంధీ,పొదిల రవికుమార్, శెట్టి రంగారావు,తోట రామారావు, పాల్వంచ రామారావు,తీగల విజయ్, రాపర్తి రాజా, గణేష్,మాటేటి రవి,యువతేజాలు చిరంజీవి,భానుప్రతాప్,గౌరిశెట్టి వినోద్,నలబాల హరీష్,గుమ్మడెల్లి ప్రశాంత్,హరీష్,ఆకుల సాయి,దోసపాటి కిరణ్,అరుణ్ నాయక్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, పలువురు కార్పోరేటర్స్, పాత్రికేయులు, పోలీసు అధికారులు, న్యాయవాదులు, మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు, బౌన్సర్స్, హిజ్రాలు రవిచంద్రకు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. వేద పండితులు ఆశీస్సులు అందజేశారు.

### అభినందనలు తెలిపిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పుట్టిన రోజు సందర్భంగా సీఎం కేసీఆర్ నివాసినికి వెళ్లిన గాయత్రి రవి, సీఎం కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మంత్రి కేటీఆర్ ను కలివగా ఆయన అలింగనం చేసుకున్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ గాయత్రి రవికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కూడా గాయత్రి రవిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షు తెలిపారు.

# సచివాలయ భవనాన్ని సందర్శించిన సండ్ర

- సీఎంతో కలిసి కలియ తిరిగిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి-విజయంన్యూస్:** నూతనంగా నిర్మాణ పనులు జరుగుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయ భవనాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మాత్యులు వేముల ప్రశాంత్ రెడ్డి తో పాటు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరిశీలించారు. నూతనంగా నిర్మించిన 'డా.బి.ఆర్ అంబే ద్కర్ తెలంగాణ సచివాలయ' భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా, వేదపండి తులు సూచించిన ముహూర్తం మేరకు, ఫిబ్రవరి 17వ తేదీ, శుక్రవారం ఉదయం 11.30 నుంచి 12.30 గం.ల నడుమ నిర్వహించనున్నట్టు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి తిలిపిన విషయం విదితమే.







## బిజెపి ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం

**ఏన్కూర్, జనవరి 24 (విజయం న్యూస్):** ఏన్కూర్ లోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బిజెపి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా బాలికలకు పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం మండల బిజెపి అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ మాట్లాడుతూ..... ఆడబిడ్డ ఇంటికి అందమని, ఆడబిడ్డ కళ్ళ ముందు తిరుగుతూ ఉంటే ఇంటికి సంబరమని అలాంటి ఆడబిడ్డను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదివిద్దాం అని అన్నారు. లోకానికి ఆదర్శంగా తీర్చి దిద్దుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో రెంటపల్లి నారాయణ, వేల్పుల వెంకన్న, అప్పారావు, శ్రీను, రామయ్య, దర్గయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

**ఏన్కూరు, జనవరి 24 (విజయం న్యూస్):** ఏన్కూర్ లోని కస్తూరి బాలికల విద్యాలయంలో మంగళవారం జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 2008 నుంచి ప్రతి ఏటా జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం



జరుపుతారు. ఈ సందర్భంగా బాలిక దినోత్సవ ప్రాముఖ్యతను బాలికలు తమ కళారూపాల ద్వారా, ప్రదర్శనల ద్వారా వివరించారు. ఆడపిల్లలను రక్షించి, గౌరవించి, సమాన అవకాశాలు కల్పించి ముందుకు సాగాలి. ఇంటికి వెలుగు ఆడపిల్లలే బాలిక దినోత్సవ ప్రాముఖ్యతను పలువురు వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శైలా, విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, ఉపాధ్యాయినులు, విద్యార్థి నీలు పాల్గొన్నారు.


## ఎంపీ వద్దిరాజు పుట్టినరోజు వేడుకలు

**నూగూరు వెంకటాపురం, జనవరి24, విజయం న్యూస్:** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు, వద్దిరాజు రవిచంద్ర పుట్టిన రోజు వేడుకలను మున్నూరు కాపు సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి ధనపనేని వెంకటేశ్వర్లు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి రవిచంద్రకు పుట్టినరోజు శు



భాకాంక్షలు తెలిపారు. మున్నూరు కాపులంతా కలసి మెలసి ఐక్యంగా ఉంటూ కష్ట సుఖాల్లో పాలుపంచు కోవాలని తీర్మానించు కున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జక్కుల శ్యాం,ప్రధాన కార్యదర్శి దాసరి నారాయణరావు, ఉపాధ్యక్షులు జాపతి శ్యాంసుందర్,రంగయ్య నాయుడు,సీనియర్ నాయకులు బెజ్జని సత్తిబాబు,శేరు రాంబాబు, తోట శ్రీను,జల్లిగంపల కళాధర్,పిల్లల లీలారాణి, దేవరకొండ ధనలక్ష్మి, శుభాషిని,బాసాని రమేష్, జల్లిగంపల లక్ష్మిపతి, నర్సింగుల రామారావు, గార్లపాటి రవి,ఆకుల శ్రీనివాస్,తాటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# నేలకొండపల్లిలో కాంగ్రెస్ సంతకాల సేకరణ

### పోలీస్ నియామకాల్లో కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకి న్యాయం చేయాలి : రాయల

**(నేలకొండపల్లి/కూసుమంచి-విజయంన్యూస్):** రాష్ట్ర, జిల్లా యువజన కాంగ్రెస్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ నియామకాల్లో కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు అధ్వ ర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు.. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు..వారు మాట్లాడుతూ పోలిస్ నియామకాల్లో కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, రన్నింగ్ లో క్వాలిపై అయిన వారిని మెయిన్స్ పరీక్షకి అనుమతించాలని డిమాండ్ చేశారు.

హైకోర్టు తీర్పు ప్రకారం అందరికి 7మార్కులు కలపాలని,7 మార్కులు కలపగా అర్హత, సాధించినవారిని మెయిన్స్ పరీక్ష కి అనుమతించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారు.నిరుద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన మాట ఇంతా వరకు నేరవేర్చలేదు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కి నిరుద్యోగులు బుద్ధి చెప్పాడానికి సిద్ధంగా ఉన్నారు.

**విద్యార్థిని పరామర్శించిన రాయల, కాంగ్రెస్ నేతలు**

ఖమ్మం శ్రీ చైతన్య కళాశాలలో చదువుతున్న నేలకొండపల్లి పట్టణానికి చెందిన విద్యార్థిని ప్రమాదవశాత్తు కళాశాల లో గాయపడ్డ శ్రీ చైతన్య విద్యార్థిని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పరామర్శించారు. ఈ కార్య క్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రి పోతుల అంజని, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగూరి హనుమంతరావు,దోసపాటీ శేఖర్,పోనగండ్ల నాగిరెడ్డి,తోళ్ళ బుచ్చాలు, అనంతు సత్యం మేస్త్రి, నూతలపాటి వీరభద్రం,సోడేపోంగు వెంకన్న, దుడ్డేల సంజయ్,గుండా బ్రహ్మం,షేక్.గులామ్, ఖమ్మం కాంతారావు, మల్లయ్య కాశబోయిన,పాలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కో.కోఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్, నేలకోండపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు యాతాకుల శ్రీనాథ్,పగిడిమర్రి అజయ్,లంజపల్లి వీరబాబు,పర్వత కనకయ్య,పెద్దపాక ముత్తయ్య,గట్టిగుండ్ల విజయ్, కోడి రెక్కల వినోద్,కుక్కల శ్రీను,రవి,లడంగి సాయి,దేవపోంగు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తండాల్లో విస్తృతంగా పర్యటించిన గిరిజన సంఘ నాయకులు

- **పంచాయితీల నిధులు విడుదల చేయాలనీ డిమాండ్**

**కారేపల్లి జనవరి24 (విజయం న్యూస్):** గిరిజన తండాలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీకి రావాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. మంగళవారం విశ్వనాధపల్లి భాగ్యనగర్ తండా సూర్య తండా బిక్యా తండలో స్థానిక సంఘం మండల నాయకులు సర్పంచులు బానోతు బన్సీలాల్, హలవత్ ఇంద్రజ్యోతి లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా తండాలలో వివిధ రకాల స్థానిక సమస్యలు ఉన్నాయని గిరిజనులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధులు ప్రజలు సమస్యలను తీసుకెళ్లిన పట్టించు కోవటం లేదని ఆందోళన వ్యక్తం చేసినట్లు భూక్యా వీరభద్రం అన్నారు. అధికార యంత్రాంగం గ్రామాలు ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు స్థానికంగా గిరిజన సంఘం గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. వచ్చే నెలలో గిరిజన సంఘం జిల్లా మహాసభలు



కారేపల్లి లో జరుగుతాయని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు భూక్య అశోక్ కుమార్, బానోత్ కొండయ్య, రమేష్ భూక్య తోపియా, గుగులోత్ బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.


## అగ్ని ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

- **జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశంలో అధికారులకు సూచించిన కలెక్టర్**

**ఖమ్మం, జనవరి 24:** అగ్ని ప్రమాదాల నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవన భద్రతా చర్యలు, అగ్నిమాపక చర్యలు తప్పనిసరిగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇటీవల హైదరాబాద్ లో



అగ్నిప్రమాదాలు సంభవించి మరణాలు జరిగినట్లు, అలా జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటే ఆస్తి, ప్రాణ నష్టం నివారించ వచ్చని ఆయన తెలిపారు. ఢిల్లీలో సినీమా హాల్లో ప్రమాదం సంభవించి పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగినప్పుడు, సుప్రీంకోర్టు ప్రమాదాల నివారణకు మార్గదర్శకాలు చేసినట్లు వాటిని అమలయ్యేలా చూడాలన్నారు. 5 అంత స్తులకు మించి నిర్మాణం ఉంటే ఫైర్ అనుమతి ఉండాలని, వాణిజ్య,



అపార్ట్మెంట్, మాల్స్, పాఠశాలలు, ఆసుపత్రులు అగ్నిమాపక చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో ఉన్న ప్రదేశాల్లో, పురాతన భవనాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. 500 చదరపు అడుగుల పైబడి నిర్మాణాలకు అగ్నిమాపక ధ్రువీకరణ పొందేలా చూడాలన్నారు. సెల్లార్ లలో ఎటువంటి కట్టడాలు కానీ, నిల్వలు గాని ఉంచకుండా చర్యలు తీసుకోవాలని, టౌన్ ప్లానింగ్, పోలీస్ వారు సంయుక్త తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రోడ్లు, చెరువులు, జాతీయ రహదారులపై ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, నగరంలో 7 సినిమాహాళ్లు, 16 పాఠశాలలు, కళాశా లలు, 15 ఫంక్షన్ హాళ్లు, 21 మాల్స్ ని గుర్తించినట్లు, అగ్నిమాపక నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వి.పి. గౌతమ్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, జిల్లా అగ్నిమాపక అధికారి జయప్రకాష్, మునిసిపల్, రెవిన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వితంతువులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ చేయూత

**నూగురు వెంకటాపురం/జనవరి 24/విజయం న్యూస్:** వెంకటాపురం మండలం లోని టేకులబోరు, కర్రివానిగుప్ప, ముకునురుపాలెం, వెంగళరావుపేట, కోయ బెస్తగూడెం, పాత్రాపురం, అబ్బాయిగూడెం, మొర్రవానిగూడెం, రామచంద్రాపురం , బర్రె బొంద గ్రామలలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో 80 మంది వితంతు మహిళలకు 5 కేజీల బియ్యం , చీరను వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ సర్పంచులు సత్యనారాయణ, సారయ్య చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సదర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడారు. గిరిజన గ్రామా లలో నిరుపేద వింతంతువులను గుర్తించి సాయం చేసిన గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థను అభినందిచారు. సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆంజనే యులు, కంతి ముత్తయ్య, ముర్రం రాజేష్ , కర్ని లుకా కంతి యేసు బాబు గ్రామ పెద్దలు, సంస్థ ప్రతినిధులు మురళీకృష్ణరెడ్డి, సైదులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా కొనసాగుతున్న కంటి వెలుగు

**తల్లాడ జనవరి 25 విజయం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. తల్లాడ



మండల పరిధిలోని పినపాక బిల్లుపాడు గ్రామాలలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 301 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన 51 మందికి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లాడ వైద్యాధికారి రత్న కుమార్ మాట్లాడుతూ కంటి పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని, వ్యవసాయ పనులు పంట పొలాలకు మందులు పిచికారి చేసే రైతులు తప్పకుండా కంటి అద్దాలు ధరించాలని తెలిపారు. పినపాక గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీడీవో రవీందర్ రెడ్డి సందర్శించి తగు సూచనలు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ రీతుజ, డాక్టర్ శ్రీనివాస్ భాస్కర్, సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, రాజేశ్వరి ఏఎన్ఎంలు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావుకు సన్మానం...

**సత్తుపల్లి, జనవరి24 (విజయం న్యూస్):** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావుకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం బాధ్యులు వనమా వాసు



మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు బాధ్యతలు స్వీకరించి నేటికీ ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఘనంగా సన్మానించినట్లు తెలిపారు.

జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు, అదేవిధంగా రానున్న రోజుల్లో వారి సేవలు విస్తృతంగా చేయడానికి ఇలాంటి సన్మాన కార్యక్రమాలు చాలా దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య, వాసవీ క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

# పొంగులేటి పేరేత్తారని ఆటో డ్రైవర్‌పై దాడి

## పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు





**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్:** ఓ మీడియా చానల్ అతను పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పార్టీ మార్పు అనంతరం జరిగిన పరిణా మాలపై, మీరు ఏమనుకుంటున్నారని నన్ను అడగ్గా అందులో మంత్రిపై తప్పుడు వార్తలు చేశామని ముకూమ్మడిగా దాడి చేశారని బాధితుడు టి రామకృష్ణ మీడియాకు తెలిపారు. ఖమ్మం నగరంలోని వైఎస్ఆర్ కాలనీలో టి రామకృష్ణ అనే యువకుడు ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. రోజులాగే ఆదివారం ఓ న్యూస్ చానల్ వారు వచ్చి తమ అబిప్రాయం చెప్పామన్నారని, నా అభిప్రాయాన్ని చెప్పానని అన్నారు. దీంతో కక్ష్య కట్టిన మంత్రి అనుచరులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు టి రామకృష్ణపై విచక్షణారహితంగా కొట్టి తన ఆటోను కూడా బిఆర్ఎస్ నాయకులు దాడి చేశారని, ఎవరికైనా చెప్పినట్లు తెలిస్తే డైరెక్టర్‌గా లేపేస్తామని బెదిరించారని బాధితుడు తెలిపారు. దీంతో బాధితుడు టి రామకృష్ణ తక్షణమే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని అన్నారు. అయితే ఈ కేసు విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# దొంగతనాలను అరికట్టేందుకు అందరం కలిసి కృషి చేయాలి: ఎస్సై జితేందర్

**అశ్వాపురం, జనవరి 24, (విజయం న్యూస్):** మండలంలోని మొండి కుంట గ్రామంలో చోరీల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడం గ్రామస్తులకే కాకుండా అధికారులకు కూడా ఆందోళన కలిగిస్తుంది. మంగళవారం మొండికుంట గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యా లయం వద్ద సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్యక్షతన గ్రామ పంచాయతీలో జరుగుతున్న వరుస దొంగతనాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ జితేందర్ మాట్లాడుతూ మొండికుంట



గ్రామం, చుట్టుపక్కల గ్రామాల్లోని కొంతమంది యువకులు అక్రమ సంపాదనకు, ఈజీ మనీకి అలవాటై ప్రజలను ఇబ్బంది పెడుతూ దొంగ తనాలు చేస్తున్నారన్నారు. ప్రజల రక్షణ కోసమే పోలీసులు ఉన్నారని పోలీసులకు ప్రజలు సహకరించాలని, గ్రామంలో అనుమానస్పద వ్యక్తులు సంచరించినట్లయితే 100 కు డయల్ చేసి పోలీసులకు తెలియజేయాలని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో రోజు పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. గ్రామంలోని ప్రజలు ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ జితేందర్, సర్పంచ్ మర్రి మల్లారెడ్డి సూచించడంతో కొంతమంది గ్రామ ప్రతినిధులు ప్రధాన రహదారులు కనిపించేటట్లు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని ముందుకు వచ్చారు. వారికి సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజలు తమ వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పంచుకోవడం మానుకోవాలని, ఎందుకంటే దీన్ని సంఘ వ్యతిరేక వ్యక్తులు దుర్వినియోగం చేయవచ్చు అని ఎస్ ఐ సూచించారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు, దొంగతనాలకు తావు లేకుండా గ్రామాన్ని గ్రామ ప్రజలను రక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ పాలకవర్గంతో పాటు ప్రతి వ్యక్తి మీద ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడవరపు సుధీర్, పంచాయతీ కార్యదర్శి సైదులు, నరేష్ , మొండికుంట పిఏసిఎస్ డైరెక్టర్ కాసర బాధ సందీప్, గ్రామ పెద్దలు కమటం వెంకటేశ్వరరావు, జాలే రామకృష్ణారెడ్డి, ముసుకు శ్రీనివాస్ రెడ్డి, మన్మధ రెడ్డి , కోసూరి రాజేష్, తదితరుల్ను పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ వద్దిరాజు జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి, జనవరి 24 (విజయం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి) జన్మదిన వేడుకలను మంగళవారం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ రింగ్ సెంటర్‌ల బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. నిలుస్తున్నారని కొనియాడారు. జిల్లా మున్నూరు కాపు సంఘం వద్దిరాజు నాయకత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

ఇటువంటి జన్మదిన వేడుకలు రవిచంద్ర మరెన్నో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం



అనంతరం సుజలరాణి మాట్లాడుతూ గడిచిన రెండు దశాబ్దాలుగా వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన మాన వతావాది అన్నారు. కుల, మతాలకు అతీతంగా ఆయన చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలను గుర్తించిన సీఎం కేసీఆర్ రాజ్యసభ సభ్యునిగా సముచిత స్థానం కల్పించి గౌరవించారన్నారు. ఓవైపు జాతీయస్థాయి గ్రానైట్ వ్యాపారిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రవిచంద్ర, రాజ్యసభకు సభ్యునిగా కూడా సీఎం కేసీఆర్ కు జాతీయ రాజకీయాల్లో వెన్నుదన్నుగా

నాయకులు రామిశెట్టి సుబ్బారావు, తోట గణేష్ బాబు, సుంకర వాసు, పెద్దిరెడ్డి పురుషోత్తం, మానుకోట మధు, రంగపురి వెంకటేశ్వరరావు, పి.ఎల్ ప్రసాద్, తోట కిరణ్, పులి శ్రీనివాసరావు, తోట నాని, జల్లిపల్లి మురళి, కాల్నెని కాంతారావు, రంగిషెట్టి చంటి, ఆదిమూలం మణికంత, మలిశెట్టి రాంబాబు, దిలీప్, తుతా మెహన్ రావు, కాల్నేని సాయి, పవన్, రమణ, కిరణ్, శ్రావణ్, రామక్రిష్ణ, దాసరి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.